# గణపతి తత్త్వం, మహిమ, ఆరాధన

ఓం గణానాం త్వా గణప'తిగ్ం హవామహే కవిం క'వీనామ్ ఉపమశ్ర'వస్తవమ్ |
జ్యేష్ఠరాజం బ్రహ్మ'ణాం బ్రహ్మణస్పత ఆ నః' శృణ్వన్నూతిభి'స్సీద సాదనమ్ ||

బ్రతుకంతా నింపుకోవలసింది గణపతిని.

మనబ్రతుకును "కుదురు" చేసేవాడు గణపతి.

విఘ్నాలు తొలగించేవాడు గణపతి అన్నది లౌకికార్ధము, వైదికార్థం విఘ్నం తొలగించి మోక్షం ఇచ్చేవాడు.

గణపతి లంభోదరుడు, ఎందుకంటే వేదమంత్రాలు నిండివున్న ఆమ్నాయ గర్భం కాబట్టి లంభోదరుడు.

గణపతి ఓంకార స్వరూపుడు. ఓంకార వాచకమైన బ్రహ్మము.

పసుపుముద్దగా ప్రధమ పూజ అందుకొనే నిరాకార తత్త్వం, గణేశుడుగా కొలిచే సాకారరూప తత్త్వం, అమ్మ, అయ్యల అభేదరూపం గణేశుడు.

అష్టగణపతులు మహారాష్ట్రలోను,

56 గణపతులు వారణాసిలోని, మంత్రం, యంత్ర, తంత్రాలు గల 32 గణపతులు వున్నారు. గణాపత్య పీఠం పూనే ( మహారాష్ట్రలోను) దగ్గరలో

వుంది.

🔷బ్రహ్మ వైవర్తిక పురాణం, శివ, స్కాందపురాణాలలో, వేదాలలో, ఉపనిషత్తులలో , ప్రత్యేకంగా గణేషతాపిని ఉపనిషత్తు లో, శ్రీవిద్యాసంప్రదాయంలో గణపతిగురించి విస్తారంగా వుంది.

🔷 విశ్వమంతా గణాలు, అంటే గుంపులు. గణాలు ఎప్పుడు అనేకం, సర్వగణములయందు లీనమై, గణాలను శాసించేవాడు గణేశుడు( గణ + ఈశుడు).

🔷గణపతి ప్రసన్న స్వరూపుడు

(ఏనుగు ముఖం ప్రసన్నం) . జ్ఞానం యొక్క లక్షణం ప్రసన్నత.

🔷బ్రహ్మ, విష్ణు, శివాత్మకుడు గణపతి. కార్యసాధకుడు గణపతి. తురీయ బ్రహ్మ ఉపాసనే గణపతి.

🔷గణపతి ఓంకార స్వరూపుడు అని ఆగమాలు, వేదాలు , శంకరాచార్యులు చెప్పారు.

🔷ప్రతి గమనము కాలపరిమితే . త్రికాలాలను నియంత్రిస్తూ, కాలాతీతుడు అయిన ఈశ్వరుడు

గణేశుడు.

🦋అనేక వర్ణాలలో గణపతి దర్శనం ( శుక్లవర్ణం, ఎరుపు వర్ణం), కాంతి వర్ణాలకు పతి గణపతి.

🦋విఘ్నతత్వ వ్యాఖ్యానం : విఘ్నేశ్వరుడు :
కాలమే పరిమితి, అంటే విఘ్నం, విఘ్నం లేకపోతే విశ్వం లేదు. పంచభూతాలను కుంఠం అంటే
నియంత్రించేవాడు ( సముద్రం చెలియలకట్ట దాటి రాదు ).

🦋" వినాయకుని పెండ్లికి వెయ్యి విఘ్నాలు" అన్న సామెతకు వివరణ: విఘ్నాది దేవతలు వినాయకుని పెండ్లికి వచ్చారు. వాళ్లకు వినాయకుడు శాసకుడు. అందుకని ఈసామెత.

🦋ఈశ్వర పుత్రుడుగా ఆయన తత్త్వం గణపతిలో వుంది. చంద్రలేఖ ధరించడం : మోక్ష కారకుడు,అమృతత్వానికి సంకేతం. త్రినేత్రుడు గణపతి.

🦋అంతుర్ముఖత్వం ప్రయాణానికి గణపతి ఆరాధన అవసరం. ధీరత్వం ఇస్తారు గణపతి.

🦋అథర్వ శీర్షం ( సూక్తం ) గురించి వివరణ చాలా విస్తారంగా చెప్పారు గురువుగారు. ఇది రక్షా కవచంగా
ఉంటుంది అని చెప్పారు.

🦋తత్వమసి అన్న మహావాక్య సారమే గణపతి. సర్వం బ్రహ్మమే అని చెప్తున్న బ్రహ్మమే గణపతి.

🔷జ్ఞానాన్ని కాపాడమని , చెప్పేవారిని, వినేవారిని, జ్ఞానం ఇచ్చే వ్యవస్థని కాపాడమని, గురుశిష్య పరంపరని కాపాడమని చెప్తుంది ఈ సూక్తం.

🔷సర్వదేవాత్మకుడు, వరదమూర్తి గణపతి.

🔷జ్ఞానం, బలం, ఐశ్వర్యం గణపతిని ఆరాధించడం వలన వస్తాయి. "గ" కారం జ్ఞానము, "ణ" కారం ఆనందం, ఇచ్చేవాడు గణేశుడు.

🔷అర్థవిచారణతో మంత్రాన్ని ఉపాసన చెయ్యడం నిజమైన ఉపాసన.

🔷వినాయకుడు అంటే తనకంటూ మరెవ్వరు నాయకుడు లేని మహానాయకుడు.

🔷గణేశ నవరాత్రులు శాస్త్రపరిమాణం గణేశ ఆగమాలలో వుంది.

🔷గణేశ చతుర్థిలు :

వరదా చతుర్థి : శుక్లపక్ష చవితి ( మధ్యాహ్నం చవితిఉండాలి). భాద్రపద మాసంలో చతుర్థి ముఖ్యం.

సంక్లిష్టహర చతుర్థి : కృష్ణపక్ష చవితి ( రాత్రి చవితి ఉండాలి). మాఘమాస చతుర్థి ముఖ్యం.

🦋 వినాయకుడు, షణ్ముఖుడు , ఇద్దరు విఘ్నామ్నాసంభూతులే. గోకులంలో వున్నా కృష్ణుడు గణపతిగా వచ్చారు.

🦋బ్రహ్మదేవునికి కనబడిన అసలు రూపం
" గజవదనుడైన గణపతి".

🦋తొండంరాయుడైన గణపతి, తోకరాయుడైన హనుమంతుడు ఇద్దరు సింధూర ప్రియులు,ఇద్దరి వలన శనిగ్రహ బాధలు వుండవు. గణపతి సంకష్టహరుడు , హనుమంతుడు సంకటమోచనుడు.

🦋లంబోదరుడు లో "లం"జలతత్వం. పృధ్వి తత్వంతో (మట్టి వినాయకుడు) గణపతిని ఆరాధించి జలంలో నిమజ్జనం చేయాలి.

🦋పసుపు గణపతి :మంగళకారుడు, మంగళమూర్తి, పరమశుభస్వరూపుడు.

🦋సూర్యోదయకాలంలో ( ఉషస్సు) 49 మరుద్గణాలు ( ఈశ్వరశక్తులు) ఉంటాయి, ఈ గణాలకు అధిపతి మరుద్గణపతి. సూర్యోదయం నుండి 40 నిముషాలలో ఎప్పుడైనా గణపతి ఆరాధన రోగహరణ కలుగచేస్తుంది. శుక్రవారం గణపతి ఆరాధన ముఖ్యం. మంగళవారం, శనివారం కూడా
గణపతి ఆరాధన చేస్తే మంచిది.

🦋పంచాయతనమంతా గణపతే.

🐦హేరంబగణపతి : శివుని సన్నిధిలో లీలగా ఆడుకొనే గణపతి. పంచముఖశివుని తపోఫలంగా
వచ్చినవాడు హేరంబుడు. 5 ముఖాలు, 10 చేతులతో వున్నారు గణపతి. అప్పుడు శివుడు
" గణేశ సహస్రనామ స్తోత్రం" చెప్పారు. వినాయకుడు ఫలశృతి చెప్పారు.

🐦మయూరవాహన గణపతి : యజ్ఞంలో అగ్నిహోత్రం లో నుండి వచ్చిన నెమలి గణపతికి వాహనం అయింది.

🐦మూషిక వాహన గణపతి: ఈతి బాధలు (పంటలకు చేసే కీడు) లేకుండా చేస్తాడు, పంటలదేవుడు గణపతి.

🐦 పురాణాల్లో కధలు, ఆగమాలలో సంకేతాలు ఉంటాయి.

🐦ముద్గలపురాణంలో మూషికవాహనుడైన వినాయకుని గురించి: ఇంద్రియాలతో ప్రపంచం అనే
ఇంటిలో తిరిగుతూ వస్తువులు సంగ్రహించి సుఖమో, దుఃఖమో, హృదయం అనే కలుగులో అనుభవిస్తాడు జీవుడు.

🐦జీవభావం మూషికమైతే,
దానిని నడిపిస్తున్న ఈశ్వరభావం, దానిని అధిష్టించింది. అల్పుడైన జీవుడిని, మహాస్వరూపుడైన ఈశ్వరుడు శాసిస్తున్నాడు.

నియత్రించబడే జీవభావం మూషికమైతే అధిష్టించే ఈశ్వరభావం గణేశుడు.

అనేక మూర్తులు , వాహనాలు గణపతికి వున్నాయి. గణపతిఆరాధన ప్రతికూలతలను అనుకూలతలుగా మారుస్తుంది.

గరిక పూజ గణేశునికి ప్రీతి. దర్భ, విభూది, గరిక ఈ మూడు దైవశక్తి ని గ్రహిస్తాయి.

దూర్వా మహిమ చెప్తే గణపతి సంతోషిస్తాడు.
గరికకి సూర్య శక్తి గ్రహించే శక్తి వుంది. దర్భ జాతుల్లో ఒకటి గరిక. దూర్వా సూక్తం వుంది.

తాపినోపనిషత్ విరాటరూపుడైన గణేశుని గురించి చెప్తుంది. కాల సంబంధమైన వైపరీత్యం ఏది ఏర్పడినా గణపతి అనుగ్రహం కావాలి.

వరేణ్యుడికి గణపతి ఉపదేశించిన బ్రహ్మవిద్యశాస్త్రం " గణేశ గీత".

ఉత్తమగుణాలు, అంటే ఆత్మగుణాలు అయిన
సత్యము, అహింస , శౌచము, అనసూయ, అస్తేయము ఉంటే , శాస్త్రకర్మలు కాసింత చేసిన ఉత్తమ ఫలితాలు వస్తాయి.
ద్రవ్యాదులు లేకుండా సాత్వికగుణ సంపత్తి అంటే దైవీగుణ సంపత్తి అలవరచుకోవచ్చు అని ధర్మ శాస్త్రం చెప్తుంది.

కరుణశ్రీ గారు వ్రాసిన గణేశుని తెలుగు పాట అద్భుతంగా గురువుగారు వివరించారు.

“ఆశ్రయించిన వారికి ఆనందమందారం.

అర్థితులగు వారికి అమృత లహరి .

జాలిపేగులువాడు, లోకాలకు ఆదిదేవుడే …మన పార్వతీదేవి కొడుకు”.

చింతామణి గణపతి : రత్నగర్భ గణపతి అని కూడా అంటారు. శ్రీశైలంలో మల్లికార్జునుని మందిర

మార్గంలో వున్నారు చింతామణి గణపతి.

మహామాయ, కపిలమహాఋషి తపస్సుకి ఇచ్చిన మంత్రం “ శ్రీగణేశాయనమః”.

చింతామణిని కపిలుడు గణేషునికి సమర్పించారు, అందుకని

“చింతామణి గణపతి” అయ్యారు.

భూసుర ద్రవ్యం, దైవద్రవ్యం, ఋషిద్రవ్యం అనుభవించరాదు.

కార్యసాఫల్యానికి సిద్ధి, బుద్ధి కావాలి. ఇవి రెండు అవిభాజ్య శక్తులు. అవే భార్యా స్థానములో చూపిస్తారు. గణపతిని సిద్ధి, బుద్ధి సమేతుడుగా ఆరాధించాలి.

సిద్ధి, బుద్ధిల కుమారులు “ క్షేమం( ఉన్నది ఉండడం), లాభం( లేనిది రావడం).

గణపతి ఆరాధనలో పుష్టి(సమృద్ధి), తుష్టి (తృప్తి) భార్యలుగా వస్తారు.


gurujnanam.org

🐟సంతోషం, తృప్తి దైవగుణాలు. ఇచ్చినవాటికి సంతోషిస్తే ఇంకా ఎక్కువ కలుగుతాయి.

🐟మూషిక వాహనానికి మరో తాత్విక వివరణ:

గణపతి అక్షరరూపుడు. నాలుక మూషికము వలే అటు ఇటు తిరుగుతుంది, మీద కూర్చున్న గణపతి. అక్షర గుంపులు గణాలు, గణాలపతి గణపతి.

🐟 షోడశ గణపతులలో నాట్య గణపతి ఆనందస్వరూపం. నాట్య గణపతి ఇంట్లో ఉంటే ఇల్లు సంతోషం. నాట్య కళ పూర్ణకళ, నర్తన గణపతి

సకలవిద్యలు ఇస్తారు.

🐟స్వస్తిక్ గణపతి ( సు + అస్తి= మేలు కలుగుగాక )

స్వస్తిక్ లోఉన్న 4 గురు దేవతలకు నాయకుడు గణపతి.

🐟మనస్సు నిలవదు కాబట్టి నియమాలు, సహజత్వం వచ్చేవరకు నియమాలు అవసరం. నియమాలలో గొప్పది “గురువాక్యం”.

🐟 “గురువాక్యానికి చర్చ లేదు”.

🐟మహాత్ముల చూపు వలన పాపసంస్కారాలు పోతాయి.

🐟శిష్యుడికి “ఏకాగ్రత” ముఖ్య లక్షణం. సందేహం

లేకుండా మంత్రం చెయ్యడం “శ్రద్ధ”. మంత్రం ఉపదేశం ఇవ్వడం అంటే దేవతను ఇవ్వడమే.

💦మహాగణపతి వివరణ : వల్లభగణపతి గురించి

గురువుగారు వివరణ అద్భుతం. లలిత అమ్మవారి నవ్వునుండి వచ్చినవాడు మహాగణపతి. పంచభూతాత్మికమైన రూపం మహాగణపతి. సిద్ధలక్ష్మి సమేతుడైన వల్లభగణపతి సర్వదేవాత్మకం.

🍀గురుభ్యోనమః విద్యార్థిని - రాజేశ్వరి. మేడిచెర్ల🍀